# ప్రాసక్రీడలు

శ్రీ శ్రీ

ఏర్పడింది మంత్రివర్గ
మేడుతలల పాం
నిలుప నీడలేనిచోట
నేల విడిచి సాం

*

పాలకడలి త్రచ్చినపుడు
మొదటిది హాలాహలం
రాష్ట్రమొకటి వచ్చినపుడు
రాక్షస కోలాహలం

*

గండుపిల్లి ఎండువరడు
గంగిరెద్దు గాడిద
పందికొక్కు కొండముచ్చు
ఒంటె వెరసి బూడిద

*

పోలీపోలీ ఈ నీ
భోగ మెన్నిరోజులే
ఇరవైమూడు నవంబర్
ఎంతో దవ్వు లేదులే

*

స్వామి సీతారామ్‌జీ
సర్వోదయ పంథీ
యథాశక్తి సత్యాగ్రహి
పదోవంతు గాంధీ

*

పాతపడ్డ పద్ధతులకు
కొత్తపేరు పెట్టడం
ఆటవిక యుగాలవైపు
అందర్నీ నెట్టడం

*

బస్తాలకు బళ్ళకెత్తు
పద్యాలా కవిత్వం
ప్రాచీనత పవిత్రమా
పనికిరాదొ నవత్వం

*

ప్రపంచాన్ని చూడలేని
కవిత నిజం చూపదు
ఇసకలోన తలదూర్చిన
ఉష్ట్రపక్షి బాపతు